SAMPOORNA SURAKSHA
SURAKSHA SE SAMPOORNA SURAKSHA TAK

TELANGANA STATE AIDS CONTROL SOCIETY · TGSACS

ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097

NACO
National AIDS Control Organisation



# లైంగికంగా సంక్రమించే అంటువ్యాధి

## (ఎస్ టిఐ) మార్గదర్శక ఫ్లిప్ బుక్.

మిమ్మల్ని, మీ భాగస్వామిని కాపాడుకోండి.
ఎస్‌టిఐ అంటువ్యాధిని దాచకండి,
దానికి చికిత్స తీసుకోండి.




# ఫ్లిప్‌బుక్‌ను ఉపయోగించేందుకు సాధారణ సూచనలు.

సరైన సమాచారం లేకపోవడం వల్ల, చాలామంది సురక్షితం కాని లైంగిక సంభోగం కారణంగా ఎస్‌టిఐ బారిన పడుతుంటారు. ఈ ఫ్లిప్‌బుక్‌లోని కథ మరియు సమాచారం ద్వారా, ఔట్‌రీచ్ కార్యకర్తలు మరియు కౌన్సిలర్లు ఎస్‌టిఐకి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయగలరు. అలాగే వారు అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడటంలో సహాయపడగలరు.

ఈ కథలో ముందుకు వెళ్లే కొద్ది కొన్ని ప్రశ్నలు కూడా ఉంటాయి. ఈ ప్రశ్నలను పాఠకులకు తప్పనిసరిగా అడగడం ద్వారా మీరు చెప్పిన విషయాలన్నీ వారికి గుర్తున్నాయా లేదా అనేది తెలుసుకోవడానికి వీలవుతుంది.

అదే సమయంలో ముఖ్యమైన అంశాలను మరోసారి కూడా చెప్పవచ్చు.

మీ సహకారంతో, మనమంతా కలిసికట్టుగా ఎస్‌టిఐ అంటువ్యాధి మరియు హెచ్ ఐవి రాకుండా చాలా మంది ప్రజలను కాపాడుకోగలము.



ఈమె రియా. ఈ రోజు ఆమె తన ప్రియమైన స్నేహితురాలు ఖుషీని ఇంటికి ఆహ్వానించింది! రియా కాస్త ఆందోళనగా కనిపించింది. కారణం ఏమిటని ఖుషీ ఆరా తీయగా, చాలా రోజులుగా జననేంద్రియాల ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న విషయాన్ని రియా వెల్లడించింది. తన జననేంద్రియాల దగ్గర చిన్న కురుపులు ఏర్పడ్డాయని, వాటి వల్ల దురద రావడంతో పాటు డిశ్చార్జ్ కూడా అవుతోందని చెప్పింది.



## అడగాల్సిన ప్రశ్నలు:

1. రియా తన ఇంటికి ఆహ్వానించిన స్నేహితురాలి పేరు ఏమిటి?
2. ఖుషీకి రియా ఏ సమస్యలు చెప్పింది?



కారణం గురించి ఖుషీ ఆరా తీయగా, తనకు ఆన్‌లైన్‌లో పరిచయమైన ఒక ఫ్రెండ్‌తో సురక్షితం కాని లైంగిక సంభోగంలో పాల్గొన్నానని, అప్పటి నుంచి ఈ ఇన్ఫెక్షన్ మొదలైందని, అది రోజురోజుకూ పెరిగిపోతోందని రియా చెప్పింది.



## అడగాల్సిన ప్రశ్నలు:

**1. కారణం ఏమిటని ఖుషీ అడగ్గా, రియా ఏం చెప్పింది?**

**2. ఎప్పటి నుండి రియాకు ఇన్ఫెక్షన్ పెరగడం మొదలైంది?**



రియాతో ఖుషీ ఇలా చెప్పింది - ఇది లైంగికంగా సంక్రమించిన అంటువ్యాధి, కండోమ్ లేకుండా లైంగిక సంభోగంలో పాల్గొనడం వల్ల నీకు వచ్చింది. ఖచ్చితంగా మీ ఫ్రెండ్‌కు ఆ ఇన్ఫెక్షన్ ఉండే ఉంటుంది, అందుకే తన నుంచి నీకు సోకింది. నువ్వు కండోమ్‌ను గనుక వాడి ఉంటే దీన్ని సులభంగా నివారించేదానివి, పైగా ఈ ఇన్ఫెక్షన్ గురించి ఇంత కాలం మౌనంగా ఉండటం మూర్ఖత్వమే. దీని వల్ల ప్రాణాలకు కూడా ప్రమాదం ఉండవచ్చు. నువ్వు రేపు నాతో వస్తే, మనం సంపూర్ణ సురక్షా కేంద్రానికి వెళ్దాం. అక్కడ నీకు కన్సల్టేషన్‌తో పాటు వైద్య చికిత్స ఉచితంగా లభిస్తుంది, అలాగే నీ వివరాలను కూడా గోప్యంగా ఉంచుతారు.



## అడగాల్సిన ప్రశ్నలు:

1. రియా ఏమి చేసి ఉంటే ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండేది?
2. ఇన్ఫెక్షన్ విషయాన్ని దాచిపెట్టి రియా తప్పు చేసిందా?
3. రియాను ఖుషీ ఎక్కడకు రమ్మంది?


एच.आई.वी. ,
एस.टी.आई. और
अनचाहे गर्भ होने का
जोख़िम बढ़ाता है
यौन संबंधी विषयों
पर अपने
साथी से चर्चा करें
हर बार सही तरीके से कंडोम का इस्तेमाल करें,
हमेशा सुरक्षित रहें
AIDS Helpline 1097
अधिक जानकारी के लिए नेशनल टोल फ़्री हेल्पलाइन पर कॉल करें
परामर्श और सेवाओं के लिए संपूर्ण सुरक्षा केंद्र जाएँ

సంపూర్ణ సురక్షా కేంద్రంలోని కౌన్సిలర్‌కు రియా తన సమస్యను మొత్తం వివరించింది. అప్పుడు కౌన్సిలర్ ఆమెకు ఎస్‌టిఐతో పాటు హెచ్‌ఐవి, హెపటైటిస్, మరియు సిఫిలిస్‌కు సంబంధించిన పరీక్షలు కూడా చేశారు.

పరీక్షల్లో తనకు హెచ్‌ఐవి మరియు హెపటైటిస్ నెగిటివ్‌గా రావడంతో రియా ఊపిరి పీల్చుకుంది. లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులకు (ఎస్‌టిఐ) సంబంధించి కౌన్సిలర్ ఆమెకు మందుల కోర్సును ప్రారంభించారు, అలాగే సురక్షితమైన లైంగిక సంభోగ పద్ధతుల గురించి కౌన్సిలింగ్ చేశారు.



## అడగాల్సిన ప్రశ్నలు:

1. హెచ్‌ఐవి మరియు హెపటైటిస్ పరీక్షల అవసరం ఏమిటి?
2. రియా గుర్తుంచుకోవాల్సిన అంశాలేమిటి?


HIV and Hepatitis Report
NEGATIVE


के साथ!
कभी किसी से भी सुई/ सिरिंज साझा न करे
NIRODH

ఎస్‌టిఐలకు సంబంధించి సరైన మరియు సంపూర్ణమైన చికిత్స అందించడం కోసం లైంగిక భాగస్వామికి కూడా కౌన్సిలింగ్, పరీక్షలు, చికిత్స చేయడం చాలా ముఖ్యమని రియాకు కౌన్సిలర్ తెలిపారు.



## అడగాల్సిన ప్రశ్నలు:

**ఎస్‌టిఐకి సంబంధించి సరైన మరియు సంపూర్ణమైన చికిత్స అందించడం కోసం లైంగిక భాగస్వామికి కూడా పరీక్ష, చికిత్స చేయాల్సిన అవసరం ఏమిటి?**


NIRODH
HIV
Positive
Negative

సంపూర్ణ సురక్షా కేంద్రంలో ఇచ్చిన మందుల కోర్సును రియా సకాలంలో పూర్తి చేసింది, అలాగే ఇప్పుడు తన ఇన్ఫెక్షన్ పూర్తిగా నయం అయిపోయింది. కౌన్సిలర్ చెప్పిన విషయాలన్నీ రియా తప్పకుండా పాటిస్తోంది, కండోమ్ లేకుండా లైంగిక సంభోగం గురించి ఆలోచనే మానేసింది. అంతేగాకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు కూడా చేయించుకుంటోంది.




## అడగాల్సిన ప్రశ్నలు:

1. ఈ కథ నుంచి మీరేమి తెలుసుకున్నారు?
2. డాక్టర్‌ను సంప్రదించిన తర్వాత రియా తన జీవితంలో ఎలాంటి మార్పులు చేసుకుంది?

ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097

నేర్చుకో, అర్థంచేసుకో, చిరకాలం జీవించు

NACO

National AIDS Control Organisation

India's response to HIV & Sexually Transmitted Infections

Ministry of Health & Family Welfare, Government of India

www.naco.gov.in

TELANGANA STATE AIDS CONTROL SOCIETY

TGSACS

# SAMPOORNA SURAKSHA

SURAKSHA SE SAMPOORNA SURAKSHA TAK

హెచ్ఐవి మరియు ఎస్‌టిఐ సంబంధిత ఉచిత సలహాలు, సేవల కోసం సంపూర్ణ సురక్షా కేంద్రాన్ని సందర్శించండి లేదా మరింత సమాచారం కోసం నేషనల్ టోల్-ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్ లైన్ నంబర్ 1097కు కాల్ చేయండి

National AIDS Control Organisation
India's response to HIV & Sexually Transmitted Infections
Ministry of Health & Family Welfare, Government of India
www.naco.gov.in

सत्यमेव जयते
Ministry of Health & Family Welfare
Government of India

GOVERNMENT OF TELANGANA

TELANGANA STATE AIDS CONTROL SOCIETY
•TGSACS•

# TELANGANA STATE AIDS CONTROL SOCIETY